విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, మార్చి 2025

కత్తులు, కర్రలతో దాడి..

వైసీపీ నాయకుడు లోకేష్‌పై హత్యాయత్నం
అడ్డొచ్చిన తండ్రి, తమ్ముడులపై దాడి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కోయిలకుంట్ల మండలం కంపమల్ల గ్రామంలో వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ సోముల లోకేష్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన ప్రత్యర్థులైన టిడిపికి చెందిన కొంతమంది లోకేష్ పై దాడికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన తండ్రి తమ్మునిపై కూడా దాడి చేశారు. మాజీ సర్పంచ్ వైసీపీ నేత లోకేష్ రెడ్డి తీవ్ర గాయాలు పాలు కావడంతో రామానికి చేరుకున్న పోలీసులు బాధితుని అతని తండ్రి, తమ్ముని నంద్యాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. లోకేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో అతనికి అత్యవర చికిత్స అందిస్తున్నారు వైద్యులు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నంద్యాలలో చికిత్స పొందుతున్న లోకేష్ ను అతని తమ్ముడు, తండ్రిని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దానికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రాజకీయ కక్షల తోనే లోకేష్ ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. బాధితులు బంధువులు తెలిపిన వివరాల మేరకు రాత్రి 10 గంటల సమయంలో కంపమల్ల గ్రామానికి చెందిన టిడిపి వర్గీయులు లోకేష్ రెడ్డి ఇంటి మీద సుమారు 15 మంది దాడి చేసి ఇనుప రాడ్లు, పైపులతో వచ్చి...ఇంటి తలుపులు, టీవి, పర్నెచ్చర్ ధ్వంసం చేశారు. ఇంటి ముందు నిద్రిస్తున్న లోకేష్ తండ్రి వెంకటరామిరెడ్డి పై కూడా ఇనుపరాడ్లతో దాడి చేశారు. ఇంట్లో ఉన్న లోకేష్ తమ్ముడు వెంకటేశ్వర్ రెడ్డిని బయటికి వచ్చి గాయపరిచారు. ఇంతలో ఇంటిపై దాడి చేసిన విషయం తెలుసుకున్న లోకేష్ రెడ్డి... ఇంటికి రాగా ముకుమ్మడిగా ఒక్కసారిగా తనపై దాడికి పాల్పడ్డారు. ప్రాణం భయంతో పొలాల్లోకి పరుగులు తీసిన లోకేష్ రెడ్డి పై చినుపురాండ్ల తో పైపులతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు సుమారు గంటసేపు ఈ దాడి జరిగింది. కొందరు పోలీసులు విషయం తెలియజేయడంతో హుటా కొట్టిన పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. పోలీసు వాహనం సైరన్ విని లోకేష్ పై దాడి చేస్తున్న దుండగులు చనిపోయాడని లోకేష్ ను వదిలిపెట్టి వెళ్లారు. తీవ్ర రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న లోకేష్ రెడ్డిని పోలీసులు కోయిలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లోకేష్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన పై 9 మంది టిడిపి వర్గీయులుపై కేసు నమోదు చేశారు.

టిడ్కో గృహాల్లో..
వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : నంద్యాలలో నిర్మించిన టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్ బిసి కాలనీలోని టిడ్కో గృహాలను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులుతో కలిసి జిల్లా కార్యదర్శి రంగనాయుడు పరిశీలించారు. అనంతరం రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట, ఎస్ ఆర్ బి సి, వైఎస్ఆర్ నగర్‌లో పదివేల మందికి టిడ్కో గృహాలు నిర్మించి ఇచ్చేందుకు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి 90 శాతం పూర్తి చేసి మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందివ్వడంలో ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభించి 10సంవత్సరములు అయినా డీడీలు కట్టిన లబ్ధిదారులకు అందివ్వలేక పోయారన్నారు. ఎస్ఆర్‌బిసిలో 3850 టీడ్కో గృహాలు ఉంటే కేవలం 150 మంది మాత్రమే నివాసాలు ఉంటున్నారన్నారు. వారు కూడా రాత్రి అయితే బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని ఆప్రాంతంలో పరిశీలించేటప్పుడు అది అడవిని తలపించే విధంగా ముళ్ళ పొదలతో నిండి ఉందన్నారు. డ్రైనేజీ కాలువలు, మంచినీటి సౌకర్యం లేదని ఈ ప్రాంతమే ఇలా అంటే వైయస్సార్ నగర్, అయ్యలూరులో ఇంకా ఘోరంగా టిడ్కో గృహాలు ఉన్నాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మొదలు పెట్టిన టిడ్కో గృహాలను మంత్రి ఫారుక్ ఆ ప్రాంతాలను పరిశీలించి త్వరగా అప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి డిడిలు కట్టిన ప్రతి లబ్ధిదారులకు అందివ్వాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, చాంద్ బాషసాల మద్దిలేటి,మద్దయ్య, దానం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి అని ప్రిన్సిపల్ హేమీమా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ,బైపిసి సీఈసీ గ్రూపులలో ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓసి బీసీ విద్యార్థులకు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయల ఫీజు ఉంటుందని అన్నారు.

రాతి దూలం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని పెద్దవంగలిలో శ్రీ హజరత్ దస్తగిరి స్వామీ ఉరుసు సందర్భంగా రాతి దూళం పోటీలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను దర్గా కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన 11 జతల వృషబాలు పాల్గొంటున్నాయన్నారు.విజేతలైన వృషభాలక మొదటి బహుమతి రూ.40,116 దస్తగిరి స్వామీ కమిటీ,రెండవ బహుమతి రూ 30,116లు చింతలచెరువుకు చెందిన దూదేకుల సుబ్బరాయుడు, కొత్తపల్లెకు చెందిన సిద్దయ్య,మూడవబహుమతి రూ 20,016లు చాగలమర్రికి చెందిన కొలిమి హుసేన్‌వళి,నాలుగవ బహుమతి రూ 15,016 దర్గా కమిటీ,ఐదవ బహుమతి 10,016లు వెన్నపూస చెన్నమ్మ మనువడు అచ్చుకట్ల మాబుషరీఫ్,ఆరవ బహుమతి 5,016లు చాగలమర్రికి చెందిన గాడి దాదాపీర్,ఏడవ బహుమతి రూ 3,016లు పోతినేని బాలయ్య,ఎనిమిదవ బహుమతి రూ 2,016లు కరీంసాగారి గౌస్‌లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని నగళ్ళపాడు గ్రామం వద్ద 40 వ జాతీయ రహదారిపై కారు బోల్తా పడి నలుగురు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే బనగానపల్లెకు చెందిన వారు తిరుపతికి దైవదర్శనానికి వెళ్ళి తిరిగి బనగనపల్లెకు వెలుతుండగా నగళ్ళపాడు గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి భవనాసిలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రాజారెడ్డి,హర్షకు తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బనగానపల్లె తాహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారుల సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ బి నారాయణ రెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. రాబోయే 12 నెలల కాలానికి చేపట్టాల్సిన అన్ని శాఖల యొక్క విధి విధానాలు మార్గదర్శకాల గురించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, ఈఓఆర్‌డి సతీష్ కుమార్ రెడ్డి మండల విద్యాధికారి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో 8వ సారి జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బొమ్మల సత్రం నందు శ్రీకాంత్ రెడ్డి, అన్సర్ అహ్మద్, సుబ్బన్న, మస్తాన్ వలి, హుస్సేన్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ, చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 230కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 7 సార్లు నిర్వహించిన జాబ్ మేళాలో 27 కంపెనీలు 1286 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, అందులో 542 మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు.

16న సంస్మరణ సభ

విశాలాంధ్ర-డోన్ : సీపీఐ మాజీ డోన్ మండల కార్యదర్శి న్యాయవాది కామ్రేడ్ దిగురి ఖాసీం సాహెబ్ సంస్మరణ సభ డోన్ పట్టణంలో షాదిఖానాలో 16ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సీపీఐ మండల,పట్టణ కార్యదర్శులు బి.నారాయణ,మోట రాముడులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దిగురి ఖాసీం సాహెబ్‌తో ఉద్యమంలో పనిచేసిన సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఆహ్వానాన్ని మన్నించి ఈ సభలో పాల్గొని కామ్రేడ్ దిగురిఖాసీం సాహెబ్‌కి నివాళులర్పించ వలసిందిగా కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్‌లను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి : కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్లను క్రమబద్ధీకరించాలని జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డి.ప్రవీణ్ కుమార్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ దే సందర్భంగా మండల కేంద్రమైన కొత్తపల్లిలోని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో కీలక పాత్ర పోషిం చే ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫ లమయ్యాయన్నారు.ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని, సమా న పనికి సమాన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

CHANGE OF NAME

I, Nalupolu Manjula (Old Name) W/o Nalupolu Sreenivasulu, resident of D.No. 8-1-18-14/1, Indira Nagar, Near Venkateswara Degree College, Dhone - 518222, A.P. I have changed My Name as Kola Manjula (New Name) W/o Nalupolu Sreenivasulu. Hereafter my Name is known as Kola Manjula (New Name) W/o Nalupolu Sreenivasulu.

అక్కడ ఆరిపోవు..
..ఇక్కడ వెలగవు

విశాలాంధ్ర - శిరివెళ్ల : శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందించే నాథుడు కరువయ్యారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం తర్వాత అతిపెద్ద గ్రామంలో ఉన్నటువంటి మేజర్ గ్రామపంచాయతీలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కరించే వారు కరువయ్యారని ఆరోపిస్తున్నారు. యర్రగుంట్ల గ్రామంలోని యానాది కాలనీలో సుమారు రెండు నెలలకు పైగా వీధిలైట్లు వెలగక రాత్రి సమయంలో గాఢాంధకారం నెలకొని ఉన్నదని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. యానాది కాలనీ గ్రామం చివర ఉండడం పొలాలు సమీపంలో ఉండడం వల్ల నిత్యం విష సర్పాల సంచారం అధికం అయ్యిందని రాత్రి సమయంలో వీధిలైట్లు లేకపోవడంతో బయటికి వెళ్లాలంటే భయాందోళన నెలకొన్నదని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలకులకు గత రెండు నెలల నుండి వీధిలైట్లు వేయాలని మొరపెట్టుకుంటున్న మొర ఆలకించే నాథుడు కరువయ్యారని అన్నారు. వీధిలైట్లు వెలగని సమస్య యానాది కాలనీలో ఉంటే పగలు రాత్రి అనే తేడా లేకుండా కర్ణమయ్య కాలనీలో నిత్యం వీధిలైట్లు వెలుగులు జిమ్ముతున్నాయని ఒక కాలనీలో చీకట్లు మరో కాలనీలో నిత్యం వెలుగులు అన్న చందంగా యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ లోని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ఈవో తరచూ సెలవుల్లో ఉండడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని అంటున్నారు. మండల స్థాయి అధికారులైనా స్పందించి యానాది కాలనీలో వీధిలైట్లు వెలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు పేర్కొంటున్నారు.

అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వెలుగోడు : రాష్ట్ర అసెంబ్లీలో అటవీశాఖ అధికారులపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. కడప జిల్లా జ్యోతి క్షేత్రంలో ఇటీవల అటవీ శాఖ అధికారులు తొలగించిన కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన సత్రంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలో అనాదిగా నల్లమల అడవుల్లో వెలసిన శైవ క్షేత్రాల వద్ద భక్తులచే నిర్వహిస్తున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమాలపై అటవీ శాఖ దాడులను ఎమ్మెల్యే బుడ్డా తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొవాలని, అదే సమయంలో అడవిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని, అంతే కానీ లక్షలాది మంది భక్తులకు అన్నదానం చేస్తున్న ఆశ్రమలపై ఎలాంటి సమాచారం లేకుండా, ప్రభుత్వానికి తెలపకుండా అటవీ అధికారులు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే బండి ఆత్మకూరు మండలం ఓంకారం క్షేత్రంలో సైతం గతంలో ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయని వెల్లడించారు. మళ్ళీ ఇలాంటివి జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం మహానంది దేవస్థానం - గాజులపల్లె వరకు నిర్మిస్తున్న రహదారిని సైతం అడ్డుకున్నారని మండిపడ్డారు. కాశిరెడ్డి రెడ్డి నాయన ఆశ్రమంను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అలాగే మరోసారి ఏ క్షేత్రంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అరికట్టాలని సభ దృష్టికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తీసుకువచ్చారు.

స్పందించిన మంత్రి లోకేష్ : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కాశిరెడ్డి ఆశ్రమాలపై సభ దృష్టికి తేవడంతో , స్పందించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ జ్యోతి ఆశ్రమంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద అటవీ అధికారులు కూల్చిన పలు షెడ్లను సొంత నిధులతో నిర్మిస్తారని హామీ ఇచ్చిన నారా లోకేష్ 24 గంటల్లోనే పునర్నిర్మాణం పనులు ప్రారంభించారు. కూల్చిన చెట్లను తొలగించి నూతన షెడ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టారు. దీనికి బుడ్డా రాజశేఖర్ రెడ్డి విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

విచారణ జరపకపోతే ఉద్యమమే..

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని, విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల ఉన్నత అధికారి అయిన అర్జెడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను ఇప్పటి ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయగా ఆ చెక్కులను విద్యార్థులకు అందించకుండా విద్యార్థులు కళాశాల యొక్క ఫీజును పూర్తి స్థాయిలో చెల్లిస్తేనే మీచెక్కులు అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ సర్క్యులర్ జారీ చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఒకవైపున ఏకళాశాలలు విద్యార్థులను ఫీజు కట్టాలని అడగవద్దని, అలా చేస్తే వాటిపైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటిస్తే అవేవి పట్టించుకోకుండా ప్రైవేటు కళాశాలలో కన్నా హీనంగా ప్రభుత్వ పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. న్యాక్‌లో జరిగిన అవినీతిపైన కూడా సమగ్ర విచారణ జరిపించాలనీ, కళాశాల అభివృద్ధి అనేది పూర్వం చదివిన విద్యార్థులు సొంత నిధులతో కళాశాల అభివృద్ధి చేస్తే ఆ అభివృద్ధిని నా సొంత ఖర్చులతో చేశానని చెప్పి, బిల్లులు సృష్టించుకుని అవినీతికి పాల్పడ్డారని, అడిషనల్ ఫీజులు, స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజులను, కళాశాల ప్రిన్సిపాల్ వారి సొంత అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్‌కు అర్జేడి సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చారని, త్వరలో వీటి పైన సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మండల అధ్యక్షులు ప్రవీణ్, మహేష్, హరి, మల్లీ , విష్ణువర్ధన్, మోహన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే పనులను పూర్తి చేయండి

విశాలాంధ్ర - బేతంచెర్ల : నేషనల్ హైవే 340 బి పనులను త్వరగా పూర్తి చేసి, తమను దుమ్ము, ధూళి నుండి ఆదుకోవాలని గోరుమాను కొండ తండా గ్రామస్తులు విన్నవిస్తున్నారు. సోమయాజుల పల్లె టు డోన్ హైవే పనులని నిర్లక్ష్యం చేస్తూ ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడుతున నేషనల్ హైవే కాంట్రాక్టర్,గోరు మానుకొండ తండా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నేషనల్ హైవే రోడ్డుని పరిశీలించి ప్రజలు ద్విచక్ర వాహనాల కిందపడి కాలు చేతులు పోగొట్టుకుంటున్నారని ఏదైనా మనిషికి, ప్రయాణికుని ప్రాణాలతో జరగరిని జరిగితే త్రీవ పరిణామాలు ఎదుర్కోవాల్సిన వస్తుందని వారు హెచ్చరించారు. ఒకవేళ మనిషి ప్రాణం పోతే కోటి రూపాయల పరిహారం చెల్లించవలసిన వస్తుందని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా నేషనల్ హైవే ని త్వరగా పూర్తిచేసి ప్రజల ప్రయాణికుల ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని లేకపోతే స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మరియు రాష్ట్రమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన వ్యక్తం చేసిన వారిలో గోరుమానుకొండ తాండ గ్రామ పెద్దలు రవీంద్ర నాయక్, నాగేశ్వరావునాయక్, స్వామి,గౌతమ్ నాయక్, వెంకటేష్ నాయక్ ,శంకర్ నాయక్, రాముడు నాయక్, శీను నాయక్, దేవా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటింటికి వెళ్లి అదనపు ఆర్థిక సాయం గురించి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హౌసింగ్ ఇంజనీర్లు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి గృహ నిర్మాణ అదనపు ఆర్థిక సాయం గురించి తెలియజేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలను ఆదేశించారు. సర్వే సిబ్బంది సంబంధిత లాగిన్ లో వివరాలు పొందుపరిచి లబ్ధిదారులతో జియో టాగింగ్ చేసి అప్ లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాల కింద 21,711 గృహాలు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు గతంలో ఒక యూనిట్‌కి 1.80 లక్షల రూపాయలు వచ్చేదన్నారు. వీటికి అదనంగా ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకునే 21,910 మంది లబ్ధిదారులకు 114.24 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి 7069 గృహాలు పూర్తిచేయాలని లక్ష్యంలో భాగంగా ప్రతి రోజు పత్తి మండలంలో మూడు గృహాలు చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ మేర పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పీఎం జన్మన్ కింద ఆత్మకూరు, ఆళ్లగడ్డ,నందికొట్కూరు,పాణ్యంలోని చెంచుగూడేలలో 527 గృహాలు నిర్మించాల్సి ఉందని అందుకు యూనిట్ విలువ 2.29 లక్షల రూపాయలకు అదనంగా మరో లక్ష రూపాయలు అదనపుసాయం అందుతుందని తెలిపారు.

కేఎల్ఎస్సాఆర్ కంపెనీపై కేసు నమోదు చెయ్యాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూర్ కేజీ రహదారిపై పైపులైన్ నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కేఎల్ఎస్ఆర్ కంపెనీపై పోలీసులు కేసు నమోదు చేసి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుని భార్య బ్రాహ్మణ కొట్టుకూర్ పోలీస్ స్టేషన్ నందు గురువారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. బ్రాహ్మణకొట్కూర్ గ్రామానికి చెందిన గొల్ల చిన్న శేషన్న (42) అనే వ్యక్తి గ్రామంలో ,ప్రైవేట్ ఎలక్ట్రిషన్ షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని అతని భార్య జయమ్మ తెలిపారు. గతకొన్ని రోజులుగా గ్రామంలోని కర్నూలు-గుంటూరు రహదారిపై పైప్ లైన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని అయితే మంగళవారం రాత్రి షాపు పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న శేషన్న ప్రమాదవశాత్తు పైపులైను కొరకు ఏర్పాటు చేసిన పెద్ద గోతిలో పడడం జరిగింది.చుట్టు ప్రక్కల వారు గమనించి గోతిలో నుండి బయటకు తీయగానే గాయాలైన అతనిని తమ బంధువుల సహకారంతో 108 అంబులెన్స్ ద్వారా కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు పరీక్షించిన అనంతరం 12వ తేదీన ఇంటికి పంపడం జరిగిందన్నారు. అయితే అదే రాత్రి 9గంటల సమయంలో తలలో పోటు నొప్పి అంటూ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వెంటనే కర్నూల్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లడం జరిగిందని అక్కడి వైద్యులు మరణించాడని ధృవీకరించారు. నా భర్త చిన్న శేషన్న మృతికి కారణమైన కేఎల్ఎస్ఆర్ కంపెనీ అధికారులపై,సైట్ ఇంజనీర్లపైన కేసు నమోదు చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె బ్రాహ్మణ కొట్కూర్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో పైపులైన్ పనులు నిర్వహిస్తున్న కె ఎల్ ఎస్ ఆర్ కంపెనీవారు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో కంపెనీవారు పైపులైను కోసం తీసిన గోతిలో పడి నా భర్త మృతి చెందినట్లు ఆమె తెలిపారు. ఆయన మృతితో తమ కుటుంబం రోడ్డున పడినట్లు అయిందని ఆమె వాపోయారు.

వరిగడ్డి వామి దగ్ధం..

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : మండలంలోని తరిగోపుల గ్రామంలో గురువారం గొల్ల రామకృష్ణకు చెందిన వరి గడ్డివామి ప్రమాదవశాత్తు కాలిపోయాయి. ఈ సందర్భంగా బాధితుడు గొల్ల రామకృష్ణ మాట్లాడుతూ మూగజీవాలకు వరిగడ్డి లేకపోవడంతో ఇతర రైతుల దగ్గర నుంచి ఆరు ఎకరాల వరి గడ్డి,రెండు ఎకరాల బుడల కట్టే, మినుపు పొట్టు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా సిగరెట్ బిడి తాగి పడేయడం వల్లననే మంటలు చెలరేగి గడ్డివాము దగ్ధమై ఉంటాయని ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నాడు.చుట్టు పక్కల వాళ్లు వచ్చి మంటలను అదుపు చేసే లోపే మంటలు చిలరేగాయి. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తీయడంతో సమీపంలో ఉన్న గడ్డివాములకు ప్రమాదం తప్పడం వల్ల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మూగజీవాల నోటికాడిది గడ్డివామి కాలిపోవడంతో బాధితులు బోరును విలపిస్తున్నారు. సుమారు లక్ష50వేలు రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపాడు.

పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతోనే చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని తెలుగు యువత మండల అధ్యక్షుడు మందడి దొరబాబు రెడ్డి, టిడిపి యువ నాయకులు మద్దికుంట మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తరిగొప్పుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు మందడి దొరబాబు రెడ్డి, మద్దికుంట మహేష్ రెడ్డిలు విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడు, పెన్ను పెన్సిల్, స్కేల్,ఎరైజర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ, లక్ష్మన్న, ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, లక్ష్మీనారాయణ, విజయలక్ష్మి, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని మదనంతపురం గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో ట్యాంకర్లతో తాగునీటి సరఫరాను చేపట్టారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతో గురువారం మండల తెలుగు యువత నాయకులు అంబటి వివేకానంద రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, నంద్యాల ప్రసాద్ తదితరులుమదనంతపురం గ్రామం ఈబీసీ కాలనీలో త్రాగునీటి సరఫరాను ప్రారంభించారు. ఇటీవల గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్యపై పత్రికలలో వరుస కథనాలు పచురితమయ్యాయి. దీంతో మంత్రి బీసీ ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలి ట్రాక్టర్ ట్యాంకర్లతో త్రాగునీటి సరఫరాను ఆయా కాలనీలలో చేపట్టారు. గ్రామ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రభుత్వ బోర్లు పనిచేయక తాగునీటి కష్టాలు గ్రామం లో మొదలయ్యాయి. ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేపట్టడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.దస్తగిరమ్మ, జిల్లా కార్యదర్శి డి.రమీజాబి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రాధలు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.నరసరావు అధ్యక్షతన భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ వారికి కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్,జిల్లా నాయకులు కృష్ణమూర్తి, బతకన్న, ఆశా యూనియన్ నాయకులు తులసమ్మ, నాగలక్ష్మి, రాధిక, రాధ, అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి, మీనా, వరలక్ష్మీ, రామక్క, శివమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందుబాటులో అధికారులు లేకపోవడంతో వినతిపత్రాన్ని గోడకు అంటించారు.

పేద ముస్లింలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పేద ముస్లీం కుటుంబాలకు రెండు సెంట్ల ఇంటిస్థలం ఇవ్వాలని సీపీఐ నగరకార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. నగర కార్యదర్శి పి.రామ కృష్ణారెడ్డి, ఇన్సాఫ్ జిల్లా నాయకులు అన్వర్ బాష మాట్లాడుతూ కర్నూలు నగరలోని జొహరాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న వక్ఫ్‌బోర్డు భూమి. సర్వే నెంబరు 154లో ఈ సర్వే నెంబర్ భూమి మొత్తం విస్తీర్ణం 12 ఎకరాల 49 సెంట్లు ఈ భూమి ఇప్పటికే దాదాపుగా ఏడు ఎకరాల దాకా అన్యాక్రాంతమైందన్నారు. ఉన్న ఐదు ఎకరాలు కూడా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ప్లాట్లు వేసి అమ్మివేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నగరంలో వేల మంది ముస్లిం సోదరులు ఇల్లు లేక ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వారందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని భూమిని కాపాడాలన్నారు. వక్ఫ్ బోర్డు అధికారులు పరిశీలన చేయాలని, ఎవరైతే కబ్జా చేయాలని చూస్తున్నారో వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. పేద ముస్లింలకు ఇంటి స్థలాలు రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఒక్కరికి రెండు సెంట్లు ప్రకారం సీపీఐ ఆధ్వర్యంలో పంచుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్.గిడ్డమ్మ, జరీనా బేగం, దేవి భాయ్, ఆశ బేగం సోఫియా, కరీమున్నీ ప్రజానాట్యమండలి నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, శివ, డప్పు బద్రి, రాజేష్, భీమిరెడ్డి, శీను, రాజన్న, పురుషోత్తం పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని ఏపీ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రమేష్, పట్టణ కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏపీఆర్ఎస్ స్కూల్‌ను సందర్శించగా పాఠశాల ఆవరణంలో పెరిగిపోయిన కంప చెట్లు, వ్యర్థాల తొలగింపు పనులను విద్యార్థుల చేత చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్య సించేందుకు పంపిస్తే, విద్యా బోధన చేయవలసిన ఉపాధ్యాయులు, విద్యార్థులుచే ఇలాంటి పనులు చేయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.జిల్లా అధికారులు స్పందించి పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గుండెపోటుతో వలస కూలీ మృతి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన హరిజన కోడివిల్లి నరసప్ప (54) బతుకు దెరువు కోసం బెంగుళూరుకు వలసవెళ్లి గుండె పోటుతో మృతి చెందారు. అక్కడ సిమెంటు పని చేస్తుండగా హఠాత్తుగా గుండెపోటు సంభవించి కుప్పకూలి మృతి చెందారు. గురువారం చిన్న తుంబలం గ్రామానికి తెచ్చిన నరసప్ప మృతదేహానికి టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధప్ప దని, వీరేష్ గౌడ్, నీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, మాజీ ఎంపీటీసీ ఈరన్న, చంద్రశేఖర్‌లు మృత దేహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. మట్టి ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని ఓదార్చారు. మృతుని కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఎన్నికల కమిషన్ సలహాలు, సూచనలకు ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు : చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తోంది. ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించబడని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సలహాలు సూచనలను ఆహ్వానించింది. రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షు లు, పార్టీ సీనియర్ నాయకులతో పరస్పర చర్చలను ఆశిస్తోంది. ఇదివరలో, గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు, యూనియన్ టెర్రిటరీల ముఖ్య ఎన్నికల అధికా రులు, జిల్లా ఎన్నికల అధికారులు, ఓటరు నమోదు అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలన్నారు. సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను చట్టపరమైన పద్ధతిలో ఖచ్చితంగా పరిష్కరించాలని, ఈ నెల 31లోగా కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్‌లకు పెండింగ్ వేతనాలు ఇప్పించండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు గత మూడు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని వారికి వేతనాలు ఇప్పించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు ప్రభుత్వ వైద్యశాల సూపరిం టెండెంట్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ ,డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, సెక్యూరిటీ గార్డ్స్ లా కార్యదర్శి ప్రణీత్ రాజు సురేష్, బాలన్న వినతి పత్రం అందచేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌కు గత మూడు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయని, జీతాలు చెల్లించక పోవడం కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోవడానికి పిల్లల చదువుల ఫీజులు చెల్లించడానికి చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 30వ తేదీ ప్రదానమైన ఉగాది పండుగ ఉందని, సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి కనీసం రెండు నెలల జీతాలు అయినా ఇప్పించాలని వారు సూపరింటెండెంట్‌ను కోరారు.

ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి, జిల్లా కలెక్టర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్లపాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ అన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలంలో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని కవయిత్రి మొల్లమాంబకు ఘనంగా నివాళులర్పించారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించండి : సీపీఐ

విశాలాంధ్ర - కౌతాళం: మండలంలో ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పది వారాల నుండి వేతనాలు ఇవ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మంత్రాలయం సీపీఐ నియోజకవర్గ ఇంచార్జ్ భాస్కర్ యాదవ్ అన్నారు. గురువారం మండల తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కూలీలకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలని, ఎండల తీవ్రత వలన కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి పని రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటే రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సీపీఐ కార్యదర్శి ఈరన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో బోరుకు మోటారు ఏర్పాటు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోని జగనన్న కాలనీలో చెడిపోయిన బోరుకు ఎంపీడీఓ నాగరాజు స్వామి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల క్యూరింగ్ కు నీటి కొరతను తీర్చేందుకు చెడిపోయిన బోరుకు కొత్త కరెంటు మోటార్ ను బిగించినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో చెడిపోయిన చేతిపంపులు అన్నింటినీ మరమ్మతులు చేయించినట్లు ఆయన వెల్లడించారు.

చిన్నారికి అండగా నిలుస్తాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన చిన్నారిని టీడీపీ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ గురువారం కుప్పగల్ గ్రామంలో ఇంటికి వెళ్లే చిన్నారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కురువ ఈరన్న, ఆదిలక్ష్మి దంపతులు ఆదోని ప్రభుత్వాసుపత్రికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు కర్ణాటక ఆర్టీసీ బస్సు దూసుకు వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. మృతి చెందిన దంపతులకు ఒకానొక కూతురు అనాథ అయిందని విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు స్వయానయ కుప్పగల్ గ్రామంలో చిన్నారి కుటుంబ స్థితిగతులు, బాగోగులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున రావాల్సిన ఆర్థిక పరిహారాన్ని తక్షణమే వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. చిన్నారి చదువులకు సంబంధించి ఎన్టీఆర్ ట్రస్టు పాఠశాలలో చదివించే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రామ్ భీం నాయుడు, రామాంజని, ఓంకార్ ఎల్లప్ప బాబు పురుషోత్తం, చిరంజీవి,కాసిం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-గూడూరు: వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారిణి సబియా పర్వీన్, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్ ఆయా గ్రామ పంచాయతీ కార్యద ర్శులు, సర్పంచులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిని, ఎంపీడీవో శివ నాగప్రసాదు తాగు నీటి సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా చర్యలు చేపడితే తాగునీటి సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. ఎల్ఎల్‌సీ కాలువ, సుంకేసుల డ్యామ్ నుండి గ్రామాల్లోని చెరువులు, కుంటలకు నీటిని నింపాలని అధికారులకు ఆదేశించారు. మైనర్ రిపేర్లకు సంబంధించి పైప్లైన్ పనులు, మోటర్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని కోరారు. ఈవో ఆర్ డీఎస్ మధులత, పంచాయతీ కార్యదర్శి గట్టన్న, సుధాకర్, సౌందర్య, ప్రశాంతి, ఎలిజిబెత్, ఏఈ సనా, సచివాలయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నానికే మూసేసిన పశువుల ఆసుపత్రి

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుందలో పశువుల ఆసుపత్రి మధ్యాహ్నానికి మూతబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రెగ్యులర్ పశువైద్యాధికారి, తగిన సిబ్బంది ఉన్నప్పటికీ ఆసుపత్రి మూతపడడంతో పశువులకు ఎలా చికిత్స చేయించారని పశువుల యజమానులు పేర్కొన్నారు. గాలికుంటు వ్యాధితో గొర్రెలు మృతి చెందుతున్న పట్టించుకోవడం లేదని గొర్రెల యజమానులు వాపోయారు. గొర్రెలకాలు కుంటి వ్యాధికి మందులు అడిగితే లేదంటూ అధికారులు కుంటి సాకులు చెప్పు నాసిరకం మందులు అంటూ కొడుతున్నారని ఆరోపించారు. పశువుల ఆసుపత్రి పనివేళ్లలో సక్రమంగా తెరిచి ఉంచాలని ప్రజలు డిమాండ్ చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ గౌడ్ ను వివరణ అడగగా తాను సెలవుల్లో ఉన్నానని సిబ్బంది ఆస్పత్రిలో పనిచేస్తున్నారు ఏదైనా కేసులు ఉంటే మూసి ఉంటారని అన్నారు.

సులబ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని ప్రధాన కూడళ్ల నందు సులబ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్తా ఫ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఈవో నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండను రెవెన్యూ డివిజన్ చేయడం వలన ఆలూరు, పత్తికొండ నియోజకవర్గం ప్రజలు ప్రతిరోజు వారి అవసరాల నిమిత్తం వేలాదిమంది పత్తికొండకు వస్తుంటారని, ప్రధాన కూడళ్ళు అంబేద్కర్ సర్కిల్, పోలీస్ స్టేషన్ సర్కిల్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల దగ్గర సులబ్ కాంప్లెక్స్‌లు లేకపోవ డంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా సులబ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు పెద్దయ్య, రవి, రమేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - నందవరం: గ్రామాల్లోని సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో వై.పుల్లయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కనకవీడు పేట సచివాలయమును సందర్శించి, ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్, ఇటీవల చేపడుతున్న సర్వేల ప్రోగ్రెస్‌ను రివ్యూ చేశారు. ఉపాధి హామీ నిధుల రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ అండ్ డ్రైవ్ పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని రెండు అంగన్వాడీ సెంటర్లను సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలు, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మంచిగా అందించే విధంగా చర్యలు తీసుకొని టీచర్స్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కనకవీడు పేట సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అధికారుల కొరడా..

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగరంలో వాణిజ్య దుకాణదారులు నగరపాలక సంస్థ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని, ప్రభుత్వ ప్రయోజనాలను సగర్వంగా పొందాలని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి పాత బస్టాండ్‌లో మొండి బకాయిదారులపై కొరడా ఝులిపించారు. వినూత్నంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరణ చేసుకుని దుకాణదారులకు పువ్వులు ఇచ్చి, నగరపాలక చట్టాలకు సహకరించాలని విజ్ఞాపన చేశారు. దీర్ఘకాలంగా మొండిబకాయిలు ఉన్న దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సహకరించని దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు మాట్లాడుతూ పన్నులతోనే ప్రగతి సాధ్యమవుతుందని, వ్యాపారులు ప్రతి ఏడాది తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌ను బాధ్యతయుతంగా పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నడవడం చట్టవిరుద్ధమని, దీనివల్ల జరిమానాలు, వ్యాపారాన్ని మూసివేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు తక్షణమే తమ మొండి బకాయిలను చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీ దారులు లోకేష్, జిలాని, కార్యదర్శులు, పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బృందం ఆంతర్యమేంటి

విశాలాంధ్ర - తుగ్గలి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులను గుర్తించి వాటిలో జరిగిన అవినీతిని బయట పెట్టవలసిన సామాజిక తనిఖీ బృందం సంబంధిత అధికారులకు వత్తాసుగా విదులు నిర్వహిస్తున్నారన్న సందేహం లేకపోలేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పత్తికొండ తాలూకా కార్యదర్శి బొందిమడుగుల నాగరాజు అన్నారు. గురువారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని 2023-24 వ సంవత్సరం నకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు జరిగిన పనులలో 18వ సామాజిక తనిఖీ బృందం అవినీతి గుర్తించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని నాగరాజు అన్నారు. మండలంలో చాలా గ్రామాలలో ఉపాధి పనులలో పాత పనులకు తిరిగి కొత్త బిల్లులు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. సామాజికతనికి బృందం వారు టీఏలు, ఎఫ్ఏలు, సీనియర్ మెట్లకు అనుకూలంగా విచారణ చేపడుతున్నారని మండల ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మండలంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి తప్పులు గుర్తించారో గ్రామసభల ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆ బృందంపై ఉన్నదదన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎఫ్ఏలు టీఏల సమక్షంలో నిర్వహించడంలో సామాజిక తనిఖీ బృందం ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. ప్రజలలో ఇప్పటికే సామాజిక తనిఖీ బృందంపై నమ్మకం పోయిందని, అందుకు కారణం ఐదు ఆరు సార్లు జరిగిన ఆడిట లలో ఎంత అవినీతి సొమ్మును రాబట్టారో, అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలన్నారు. 15న జరగబోయే ఓపెన్ ఫారంలోనైనా అవినీతిని బహిరంగంగా వివరించాలన్నారు.

ఈ నెల 28న అర్ధనగ్న ప్రదర్శనలు

విశాలాంధ్ర - కోడుమూరు : ఈ నెల 28న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చేనేత రంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 17న ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామి తెలిపారు. పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల బడ్జెట్లో 2000కోట్లు కేటాయించాలని బుగుడే మాధవస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు చేనేత కార్మిక లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. చేనేతలకు 200 ఉచిత విద్యుత్ యూనిట్లు ఇస్తామని,చేనేతకు జీఎస్టీ పూర్తిస్థాయి రద్దు చేసి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.చేనేత కార్మికుల పట్ల తీరని అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. బ్యాంకుల్లో ముద్ర రుణాలు ఇవ్వడం లేదన్నారు. కుటుంబానికి రూ.5లక్షల ముద్ర రుణాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రె శ్రీరాములు, ఎస్ మహబూబ్ బాష, డి.హెరాలీ ఎస్ నరసింహులు, సాయి నాగరాజు, ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు: మండలంలోని తెల్ల రేషన్ కార్డుదారులు కార్డులలోని సభ్యులకు తక్షణమే ఈకేవైసీ చేయించుకోవాలని మండల తహశీల్దార్ వెంకటేష్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని కార్డుదారులందరూ తమ కార్డులోని సభ్యులలో ఈకేవైసీ చేయించుకొని వారు వెంటనే రేషన్ డీలర్ల దుకాణాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ వేసి పూర్తి చేయాలని కోరారు. లేనిచో వచ్చేనెల రేషన్ కార్డుల నుంచి సభ్యులను తొలగించే అవకాశం ఉందన్నారు. కార్డులోని సభ్యులకు వచ్చేనెల రేషన్ రద్దవుతుందన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా ఈకేవైసీ చేయించు కోని వారుంటే సచివాలయాల్లో వీఆర్వోలను కలిసి ఈకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.

విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని హెబ్బూర్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడు బి.శివ శంకర్ రెడ్డి జూలైన 5, 2024 నుండి విధులకు గైర్హాజరైనట్లు ఎంఈఓ-1 తుమ్మ సత్యనారాయణ గురువారం తెలిపారు. శివశంకర్ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులకు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా విధులకు హాజరు కావడం లేదని, ఉపాధ్యాయుడికి పోస్టు ద్వారా తన నివాస స్థానానికి షోకాజు నోటీసులు, మెమోలు పంపించినప్పటికీ తిరస్కరిస్తూ వచ్చారని అన్నారు. ఉపాధ్యాయుడు వెంటనే విధులకు హాజరుకావాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తెలిపారు. గత నెలలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గురువారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టాలని తెలిపామన్నారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై నిరంతరం డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా కొనసాగుతోందన్నారు.

రక్త పరీక్షలకు క్లీయ మెథడ్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్త పరీక్షలకు క్లీయా మెథడ్‌ను ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బసాపురం లింగప్ప, అంజిత్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ పద్మ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని అన్నారు. ల్యాబ్ నందు కొన్ని రక్త పరీక్ష ఫలితాలు తప్పుగా వస్తున్నాయన్నారు. వైద్య అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శేఖర్, ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు రమేష్, పట్టణ నాయకులు, లింగప్ప, వినయ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతి వైరాన్ని మరచి స్నేహితులయ్యాయి

విశాలాంధ్ర-హొళగుంద: సమాజంలో ఈర్ష, రాగద్వేషాలకు వెళ్లి ప్రజలు ఘర్షణలు, కొట్లాటలు, దాడులు, ప్రతి దాడులు, హత్యలు చేసుకుని జైలుకు వెళ్లి కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. అయితే జంతువులు కూడా ఒక జాతికి చెందిన జంతువును ఇంకొక జాతికి చెందిన జంతువుకు గిట్టకుండా దాడులు చేసి చంపుతుంటాయి. హొళగుంద జూనియర్ కాలేజీలో శునకం, బాతుకోడి ఎంతో స్నేహంగా మెలుగుతూ కాలేజ్ ఆవరణంలో తిరుగుతున్నాయి. శునకాన్ని బాతుకూడి వెంబడిస్తూ శునకానికి ముద్దిస్తుంది. వెకిలి చేష్టలు చేస్తూ ఆనందంగా తిరుగుతుంది. జంతువులు జాతి వైరాన్ని మరచి స్నేహంగా మెలుగుతుండడంతో సమాజానికి స్నేహం బాటను శునకం, బాతుకూడి ఎంతో ఆదర్శంగా నిలిచాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ కానిస్టేబుల్ రామాంజనేయ రెడ్డి శునకం, బాతుకోడి స్నేహాన్ని చూసి మురిసి పోయారు. ప్రజలు కూడా క్షణికా వేషానికి దిగకుండా జంతువుల స్నేహాన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. జాతి వైరాన్ని మరిచి శునకం, బాతు కోడి స్నేహితులయ్యామంటూ పలువురు ప్రశంసిస్తున్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 14, మార్చి 2025

కిడ్నీ సమస్యబారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - ఆదోని: కిడ్నీ సమస్య బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని రోటరీ క్లబ్ సెక్రటరీ, డాక్టర్ సైఫుల్లా, డాక్టర్ రాజాలు సూచించారు. గురువారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అపోలో డయాలసిస్ క్లినిక్ వారి సహకారంతో ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సైఫుల్ల మాట్లాడుతూ దేవుడిచ్చిన ప్రతి అవయం మన శరీరంలో చాలా ముఖ్యమైనవని, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారంతో పాటు వ్యాయామాలు అవసరమన్నారు. రోడ్లపై తిరుగు బండారాలు, గోబి, పానీ పూరి, బర్గర్లు, కూల్ డ్రింకులు, ఆల్కహాల్ సేవించడంతో అనారోగ్యాల గురి కిడ్నీ దెబ్బతినే అవకాశం ఉందని ముఖ్యంగా ఆర్ఎంపీ డాక్టర్లు ఇచ్చే స్టెరాయిడ్స్, అధిక మోతాదు టాబ్లెట్ల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. అనారోగ్యాల గురైతే ప్రజలు ఎక్కడబడితే అక్కడ వైద్య పరీక్షలు చేసుకుని తాత్కాలిక ఉపశమనం పొంది జరగబోయే అనారోగ్య ప్రమాదాలను గమనించుకోకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. షుగర్, బిపి ఉన్నవాళ్లు కూడా కిడ్నీకి సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతులు కూడా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 100 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బసవరాజు, ప్రశాంత్ గాంధీ, రాజేష్ జైన్, సనత్ అయ్య, పద్మనాభయ్య శెట్టి, సుబ్బయ్య, హుస్సేన్ భాష, విట్టా రాజేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో కనీస సౌకర్యాలు తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రైవేటు పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సౌకర్యాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారి వీర రాఘవయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చైతన్య ప్రైవేటు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను, విద్యార్థులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి, తాగునీరు, విశాల స్థలాన్ని, పాఠశాల కు చెందిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఇక్కడ చదువుకుంటున్న 339 మంది బాల బాలికలకు కేవలం రెండు మరుగుదొడ్లను ఎలా నిర్మించాం ంటూ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు మంచినీటిని తాగేందుకు ప్లాస్టిక్ డ్రమ్మును ఎందుకు ఏర్పాటు చేశారు. ఈ డ్రమ్ములోని నీటిని చిన్నారులు తాగితే అస్వస్థకు గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ఫీజులు తీసుకురావాలని యాజమాన్యం, ఉపాధ్యాయులు చెప్పకూడదన్నారు. ఫీజుల విషయం కేవలం ఆలస్యమైనప్పటికీ తల్లిదండ్రులతోనే వసూలు చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తే ఉన్నతాధికారులకు తెలిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులకు విద్యను బోధించే వారికి తప్పనిసరిగా అర్హత కలిగి ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనర్హత కలిగిన వారిని పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమించుకుంటూ పోతే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లను పెంచాలని, విద్యార్థులు తాగేందుకు ప్లాస్టిక్ డ్రమ్మును తీసివేసి స్వచ్ఛమైన మినరల్ నీటిని తెప్పించి స్టీలు డ్రమ్మును ఏర్పాటు చేయాలని తెలపడం జరిగిందని ఆయన అన్నారు. చైతన్య పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల ఏర్పాటుపై యాజమాన్యం చూపిన నిర్లక్ష్యాన్ని, పాఠశాల పరిసరాలను, ఫీజుల వసూలు పై విద్యార్థులను అడిగిన తీరుపై, పాఠశాలకు చెందిన పలు రికార్డుల నిర్వహణలపై నివేదికలను తయారు చేసి సంబంధిత జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని నేరణికిలో గురువారం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ ఇచ్చిన రూ.5 లక్షల జెడ్పీ నిధులతో దానప్ప ఇంటి నుండి గోవిందప్ప ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను వైసీపీ సీనియర్ నాయకులు కోకిల తోట శేషప్ప భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు కోగిలతోట శేషప్ప మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ ఇచ్చిన జెడ్పీ గ్రాంట్ నిధులతో ముద్దటమాగి, పెద్దహట, నేరని కితోపాటు ప్రతి పల్లెకు ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించామని అన్నారు. ప్రజలు వర్షాకాలంలో ఎంతో అవస్థలు పడ్డారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగన్ వల్లే సాధ్యమని సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి నందుకు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు బుజ్జమ్మకు, జడ్పీ చైర్మన్‌కు, జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ కురువ వన్నమ్మ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ కురువ వన్నమ్మ వైసీపీ నాయకులు ఎస్కే గిరి, ఎస్కే సోమప్ప, ఎల్లార్తి దర్గప్ప, సవరప్ప, బొజ్జప్ప పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సి.బెళగల్: కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఉన్న పార్కులో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జన్మదిన వేడుకల సందర్భంగా టీడీపీ నాయకులు బాలాజీ వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేకును కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులు బాలాజీ వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని, ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందేటట్లు ఆయనకు భగవంతుని ఆశీర్వాదం ఉండాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీవెంకటేష్,ఈరన్న గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ గోవిందు, గౌస్ బాష, భీమన్న, దూద్ వలి, ధనుంజయ, చికెన్ ఈరన్న తదితర టీడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని చింతలాయిపల్లి గ్రామంలో పొలం విషయంపై ఘర్షణపడ్డ ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన చింతలాయపల్లి గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 144 -1లో మూడు ఎకరాల భూ సమస్యపై బత్తుల వరలక్ష్మి, దూదేకుల ఇమాంబి కుటుంబసభ్యులు ఘర్షణ పడ్డారని తెలిపారు. ఇమాంబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరలక్ష్మితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇమాంబి తోపాటు ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎస్టీ రిజర్వేషన్ కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: వాల్మీకి బోయల సుదీర్ఘ 60 ఏళ్ల పోరాట ఫలితంగాను ఎస్టీ రిజర్వేషన్ చిరకాల వాంఛ నెరవేరాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వాల్మీకి సంఘం నియోజకవర్గ సమితి నాయకులు సాయి ప్రసాద్ అన్నారు. గురువారం బీమాస్ హాల్లో ఏర్పాటుచేసిన వాల్మీకి బోయ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఉషా రాజు, తాయన్న, సింహం నాగేంద్ర, నాగిరెడ్డి, దేవేంద్ర, గోపాల్, ముని, చంద్ర, రామాంజనేయులు, సంజీవ్, నరసింహులు, లక్ష్మీనారాయణ, రామయ్యలు హజరయ్యారు. వారు మాట్లాడుతూ అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసార వాల్మీకికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో వాల్మీకులకు న్యాయపరమైన గిరిజన జాబితాలో చేర్చాలన్న ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సరైన ప్రతిపాదనలతో పంపాలన్నారు.

ఒత్తిడిని ఓడించి ఆత్మవిశ్వాసాన్ని నింపిన సందేశాత్మక శిక్షణా తరగతులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రముఖ వైద్యులు, జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, పుట్టుకతోనే చెవిటి మూగవారైనా ఎంతోమంది చిన్నారులకు కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపిన వైద్యులు, మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, డాక్టర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో బాల అకాడమీలో పదవ తరగతి విద్యార్థులకు సందేశాత్మక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారు అనుకున్న లక్ష్యాలను చేరుకునే 6-డి ఫార్ములా, వారికి ఎదురయ్యే సమస్యలైనా 'కంట్రోల్ సి-6 వివరాలను దిశా నిర్దేశం చేసే ప్రణాళికా రచనకు ఉపయోగపడే '3-ఆర్' ఫార్ములా వ్యూహాలను, ఆత్మస్థైర్యంతో ఎలా ఎదగాలో చెప్పే తరంగ వేదాంత సిద్ధాంతం వంటి విషయాలను ఎంతో చైతన్యాత్మకంగా, ప్రభావవంతంగా వివరించడమే కాకుండా విద్యార్థుల్లోని భయాలను తొలగించి, ఆలోచనాశక్తిని పెంచి, ఆత్మవిశ్వాసం నింపేలా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలఅకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు.

జూడో పోటీలకు రేయిన్‌బో విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు పెద్దకడబూరులోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల ఆలూరు జరిగిన జిల్లాస్థాయి జూడో పోటీల్లో రేయిన్ బో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కేపీ నరసింహులు, సి.వినోద్ ప్రతిభ చాటారు. వీరిని గురువారం పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు అంజి, ఉపాధ్యాయులు పుల్లయ్య, రామకృష్ణ, శామ్యూల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పోటీలలో పాల్గొని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఆల్ ఇండియా 199వ ర్యాంకు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: పెద్దకడబూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు కీర్తిశేషులు ఎ.వెంకటరెడ్డి ముని మనువ డైన ఎ.వంశీ కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎస్‌సీ సీజీఎల్ పరీక్షలో ఆల్ ఇండియా 199వ ర్యాంకు సాధించారు. దీంతో వంశీ కృష్ణారెడ్డి ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపిక అయినట్లు తండ్రి వెంకటరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. పెద్దకడబూరు వాసిగా ఇంతటి ప్రతిభ కనబరిచిన వంశీ కృష్ణారెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

పార్టీల సలహాలను పరిగణలోకి తీసుకుంటాం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: రాజకీయ పార్టీలు తెలిపే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి వారంలో రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తా మన్నారు. కాగా సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. జోహరపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేక, జోహరపురం 257, 258వ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్ళాల్సి వస్తుందని, వారిని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని టీడీపీ, వైసీపీ, సీపీఐ(ఎం), ఇతర పార్టీల ప్రతినిధులు ఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. ఓటర్ల జాబితాలో చిరునామా, నగరపాలక ఇంటి నెంబర్లు కొత్తవి గందరగోళంగా ఉందని ప్రతినిధులు ఆర్వో దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ ధనుంజయ్, సూపరింటెం డెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామంలో 2023-24 సంవత్సరంచేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది గురువారం పరిశీలించారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలోకి వెళ్లి క్షుణంగా పనులను పరిశీలించారు. అనంతరం గ్రామసభలో ప్రజల మధ్య ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. కూలీలకు పనుల కల్పన, వేతనాల చెల్లింపు, ఇతరత్రా వాటిని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకమ్మ, ఎంపీటీసీ కళావతి, పంచాయతీ కార్యదర్శి అమరావతి, నాయకులు శివరామిరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభరంగా దస్తగిరి స్వామీ ఉరుసు

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని పెద్దవంగలి గ్రామంలగ వెలసిన మహిమాన్వితుడైన శ్రీ హజరత్ దస్తగిరి స్వామీ ఉరుసు గురువారం అత్యంత వైభవంగా జరిగింది.వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి ప్రత్యేక పాతేఃహాలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉరుసు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆళ్ళగడ్డ డిఎస్పీ ప్రమోద్ ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళిధర్ రెడ్డి, చాన్‌బాషా, ఎస్‌ఐలు హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, రమణయ్య, ఎన్ఎండీ రఫిలు, పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో శ్రీ మత్ కొనిదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి తిరుణాల మహోత్సవ సందర్భంగా గురువారం వృషభ రాజుల పెద్ద బండ పందెం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. కొణిదెల గ్రామ ఆలయ ధర్మకర్త సాలె కిరణ్ కుమార్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వీరిద్దరికీ నాగటూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డాక్టర్ డి వెంకటేష్ దుస్సాలువలతో సన్మానం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చందమాల చెన్నయ్య, గుర్రం రాజు, దాసరి స్వాములు, దాసరి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను రాయలసీమ జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వివిద రికార్డులను పరిశీలించారు. ఫ్రైడే డ్రై డేను సందర్భంగా నిర్వహిస్తే దోమలు,వ్యాధి కారక కీటకాలు ఉత్పత్తి కాకుండా చేయవచ్చన్నారు. దీంతో ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకవన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి నిత్య పూజయ్య, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, స్టాఫ్‌నర్స్ ఉమాదేవి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగరంలో మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. 10 తీర్మానాలను, సాధారణ నిధుల నుండి రూ.2.06 కోట్ల నిధుల వినియోగానికి పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిసున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు యునూస్, క్రాంతి కుమార్, జుబేర్, విక్రమసింహా రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ ఇశ్రాయోలు, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే అంశంపై జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో సమాచార హక్కు చట్టం-2005 పై డిఆర్ఓ జిల్లా అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రవి కుమార్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ శుభకర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో 4(1)బి రిజిస్టర్‌తో పాటు రిజిస్టర్ 1,2 తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం క్రింద వచ్చే దరఖాస్తులను 30 రోజులలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం ఏ సమాచారాన్ని ఇవ్వవచ్చు, ఇవ్వకూడదనే అంశాలపై కలెక్టరేట్ సిబ్బంది అవగాహన కల్పించారు.

ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రములోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్మార్ట్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ కార్య క్రమం నిర్వహించి ప్రతి భను మేదస్సును చాటు కున్న చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు ఎంఈఓ నాగార్జున రెడ్డి చేతుల మీదుగా అందించి అభినందించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్మార్ట్ కిడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్ మాస్టర్ మాబూసేన్ అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి, జిల్లా పరిషత్ హై స్కూల్ సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు రామ్ భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్మార్ట్ కిడ్ స్కూల్ నందు విద్యార్థులు అబ్బురపరిచే విధంగా తయారుచేసి ప్రదర్శించిన వివిధ సైన్స్ పరికరాలను పరిశీలించి తమ ప్రతిభను చాటుకున్నారు.4 వ తరగతి చదువుతున్న పెసరాయి చాంద్ బాషా కూతురు పెసరాయి దనిన్ ప్రథమ బహుమతి కైవసం చేసుకొగా మరో 9 మంది ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి పదిమందికి తృతీయ బహుమతి పదిమందికి ప్రోత్సాహ బహుమతులు 50 మంది విద్యార్థులకు అందించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలిటరీ కాలనీలో అష్టావధాన కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు మండల పరిధిలోని నందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలిటరీ కాలనీలో గురువారం ఉదయం అష్టావధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రాజేశ్వరి అధ్యక్షత వహించారు. అష్టావధాని వక్తగా దంత వైద్యులు డాక్టర్ బోరెల్లి హర్ష హాజరవ్వగా, జిల్లా ఉప విద్యాధికారి హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో డాక్టర్ బోరెల్లి హర్ష మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి అష్టావధాన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇది 22వ అష్టావధాన కార్యక్రమం అని చెప్పారు.ముఖ్య అతిథులు జిల్లా ఉప విద్యాధికారి హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఈ అష్టావధానము చాలా ప్రత్యేకమైనదని తెలుగు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. చివరగా ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి మాట్లాడుతూ దంత వైద్య విద్యార్థి బోరెల్లి హర్ష చిన్న వయసులోనే అష్టావధాన ప్రక్రియ ను నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో అవధానం సుధాకర్ శర్మ ,మారేడు రాముడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తొగట సురేష్, తెలుగు గేయ రచయితలు మరియు తెలుగు పండితులు చంద్రమౌళిని, మాదిరాజు వరలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయులు పాండురంగయ్య, రాఘవయ్య, శ్రీనివాసులు, దేవవరం, సాహిత్య అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్వే రిపోర్టుకి కట్టుబడి ఉంటాం

విశాలాంధ్ర - ప్యాపిలి : మండల పరిధిలోని ఎర్రగుంట్ల పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బత్తుల రమేష్ రెడ్డి సర్వే రిపోర్ట్ కు కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మనోరమ ఆమె పట్ల ఎప్పుడు దుర్భాషలు చేయలేదని కానీ మాకు ఎప్పటి నుండో రాజకీయంగా ఉన్నామని ఎప్పుడు కూడా ఎవరిని దూషించలేదని అంతే కాకుండా మా పెద్ద నాయన బత్తుల. కృష్ణారెడ్డి డోన్ పట్టణానికి చెందిన మర్రి గోవిందరాజులు ఐదు ఎకరాల 10 సెంట్లు మాత్రమే ఆయనకు అమ్మారని కానీ మనోరమ ఐదు ఎకరాల 25 సెంట్లు ఆక్రమించు కుందని దీని విష యములో నేను చట్టపరంగా ఎంతవరకైనా పోరాడు తానని అంతేగాని నేను మహిళల పట్ల దుర్భాషలు చేయలేదని మనోరమ ఎస్టి సంఘం నాయకుల తరవున ఆమె నాపై కేసులు నమోదు చేయాలని చెప్పడం సమంజసం కాదని ఆమె విజ్ఞతకే వదిలేస్తు న్నానని ఆయన అన్నారు. మనోరమ అన్న మధు వారిద్దరికీ వ్యక్తిగతంగా వారికి గొడవలు ఉన్నాయి, తాను మధును ఎప్పుడు ఈ స్థలం విషయంలో ఆయనను చర్చించలేదని అంతేకాకుండా మధుకు నాకు ఎలాంటి సంబంధాలు లేవని ఆయన అన్నారు.

విద్యుత్ అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరణ చేసుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద: ఆదోని డివిజన్లోని ప్రజలు గృహాలకు 50 శాతం రాయితీ ద్వారా కల్పించే విద్యుత్ అదనపులోడు క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఆదోని సబ్ డివిజన్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీ హరి కోరారు. మండల కార్యాలయంలో గురువారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ కిలోవాట్ ప్రజలు విద్యుత్ వినియోగించుకోవాలంటే 2250 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే రాయితీ ద్వారా 50శాతం అదనపు లోడ్ విద్యుత్ క్రమబద్ధీకరణకు కేవలం ఒక కిలోవాటుకు రూ.1250 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రాయితీ అదనపులోడ్ విద్యుత్ క్రమబద్ధీకరణ మార్చ్ ఒకటో తేదీ నుండి జూన్ 30 వరకు ఆఖరి తేదీ ఉంటుందని, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు సకాలంలో విద్యుత్తు బిల్లులను చెల్లించి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని అన్నారు డివిజన్ పరిధిలో రైతులు వ్యవసాయ వినియోగానికి వినియోగించిన విద్యుత్ బకాయి రూ.13 లక్షల ఉందని ప్రజలకు నాణ్య మైన విద్యుత్ అందించడానికి ఎల్ల ప్పుడూ సిద్ధంగా ఉన్నామని అన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు ఎటువంటి లోపాలు లేకుండా వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా అదనపు లోడ్ క్రమబద్ధీ కరణకు ముందుకు రావాలని కోరారు. ఈ ఈ వెంట ఏవో బాల చౌడయ్య, విద్యుత్ ఏఈ ఓబులమ్మ, గౌడ ఉన్నారు. విద్యుత్ కార్యాల యంలో లైన్మెన్లకు విద్యుత్ బిల్లులు వసూలు చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

కొణిదెలలో ముగిసిన బండలాగు పోటీలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజవర్గం ఒంగోలు జాతి వృషభ రాజుల బండ లాగ పోటీలకు ప్రసిద్ధి గాంచినది కొణిదెల, తర్తూరు, మిడతూర్ తిరుణాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పారువేట సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం బండలాగు పోటీలు మూడవరోజు ముగిశాయి. ఈ పోటీలలో 11 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ఈ పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆలయ కమిటీ ధర్మకర్త ఎస్.కిరణ్ కుమార్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ముందుగా ఎద్దుల జతలు యజమానులులకు శాలువా కప్పి సన్మానించారు. మొదటి బహుమతి ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్, నంద్యాల రూ.1,00,116, ద్వితీయ బహుమతి ఎస్‌బిఆర్ బుల్స్ షేక్ మహమ్మద్ షరీఫ్ నారాయణపురం, అనంతపురం జిల్లా రూ.70 వేలు, తృతీయ బహుమతి దర్పల గురివి రెడ్డి కంబైన్డ్ జత ప్రొద్దుటూరు, అనంతపురం రూ.40 వేలు నాలుగో బహుమతి బీరం బుల్స్, బీరం సుబ్రహ్మణ్యం రెడ్డి ,పాణ్యం, నంద్యాల రూ.30 వేలు ఐదవ బహుమతి జీఎన్ఆర్ బుల్స్ జిల్లెల, గోస్పాడు, నంద్యాల జిల్లా రూ.15 వేలు ఆరవ బహుమతి శ్రీరాముల యాదవ్, పీఆర్ పల్లి, నంద్యాల రూ.15 వేల ఎద్దుల జతలకు నగదు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, ఆలయ కమిటీ ధర్మకర్త ఎస్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎస్.కిరణ్ కుమార్ రైతు సంఘం నాయకులు పోలీస్ రంగస్వామి, బెస్తరాజు, సిద్ధయ్య, చాపల మహేష్, కొంగర దావీదు, గనేటి రాజు ,కొంగర అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.